**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 29.09.2017.**

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 84 మంది దివ్యాంగులకు అమ్మవారి అంతరాలయ దర్శనం

దసరా ఉత్సవాల నేపథ్యంలో సేవలో వృద్ధులు, దివ్యాంగులు మరియు అనాధ బాలలకు విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపియస్ గారి ఆదేశాలపై ఇంద్రకీలాద్రిపై అమ్మవారి అంతరాలయ దర్శనం కల్పిస్తున్న విషయం విధితమే.

ఈ క్రమంలో ది.29.9.17న అంగవైకల్యం కలిగిన పూర్తిగా నడువలేని స్థితిలో వీల్ చైర్లకు పరిమితమైన అంగ వికలాంగులు అలాగే వృద్ధులు, కంటిచూపులేని వారు మొత్తం 84 మందిని చేతులపై మరియు వీల్‌చైర్లపై తీసుకుని వెళ్ళి స్వల్ప వ్యవధిలోనే అమ్మవారి అంతరాలయం దర్శనం కల్పించి సేవచేయడం జరిగింది.

కమీషనరేట్ పరిధిలో వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఆశ్రమాలు మరియు శరణాలయాల నుండి పోలీసు శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో వారికిని తీసుకువచ్చి, తిరిగి వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చడం జరిగింది.

--xx--